14న ఐటిడిఎలో జాబ్‌మేళా

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లా ఉపాధి కార్యాలయం, ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సెట్‌వెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 14న ఉదయం తొమ్మిది గంటలకు కెఆర్‌పురంలోని ఐటిడిఎలో వైటిసిలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సి.మధుభూషణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో తిరుపతి జిల్లాలోని శ్రీ సిటీలోని కాడ్బరీ చాక్లెట్ తయారి కంపెనీ ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇంటర్ ఉత్తీర్ణులై 18 నుంచి 20 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు అర్హులని తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఉన్నత చదువులకూ అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఐటిడిఎ పరిధిలోని గిరిజన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఖరీఫ్ కష్టాలు..!

ఆగస్టు రెండో వారం గడుస్తున్నా పూర్తికాని నాట్లు

ఏలూరు జిల్లాలో ఇంకా 80 వేల ఎకరాల్లో పడని నాట్లు

'పశ్చిమ'లోనూ ఇంకా పూర్తికాని 30శాతం నాట్లు

వర్షాలు లేక, నీరందక సమస్య తీవ్రతరం

బీటలు వారుతున్న కృష్ణా ఆయకట్టు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఖరీఫ్ సాగు కష్టాలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఆదిలోనే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. సాగునీటి సమస్య తీవ్రతరం కావడంతో నాట్లు కూడా ముందుకు సాగని దుస్థితి నెలకొంది. ఆగస్టు రెండో వారం గడుస్తున్నా ఇప్పటికీ రెండు జిల్లాల్లోనూ దాదాపు లక్షకుపైగా ఎకరాల్లో నాట్లు పూర్తికాని పరిస్థితి నెలకొంది. దీంతో నాట్లు పూర్తయ్యేదెప్పుడో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఏలూరు జిల్లాలోని కృష్ణా ఆయకట్టు రైతులు నీటిఎద్దడి సమస్యతో నలిగిపోతున్న పరిస్థితి నెలకొంది. ఖరీఫ్‌లో పశ్చిమగోదావరి జిల్లాలో 2.17 లక్షల ఎకరాల్లో, ఏలూరు జిల్లాలో 2.30 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేపట్టారు. జూన్ ఒకటో తేదీనే కాలువలకు సాగునీరు విడుదల చేసి ముందస్తు ఖరీఫ్‌సాగుకు అధికారులు ప్రణాళికలు రచించారు. పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా కొనసాగుతోంది. తొలుత ఎండల తీవ్రత, తర్వాత ఎడతెరిపిలేని వర్షాలతో ఖరీఫ్‌సాగుకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ప్రస్తుతం గడిచిన వారం రోజులుగా ఎండల తీవ్రత పెరగడంతో సాగునీటి సమస్య రైతులను వెంటాడుతోంది. దీంతో ఖరీఫ్ నాట్లు ముందుకు సాగని పరిస్థితి. ఏలూరు జిల్లాలో ఇంకా 80 వేలకుపైగా ఎకరాల్లో నాట్లు పూర్తికాని పరిస్థితి ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలో 2.17 లక్షల ఎకరాల సాగుకుగాను ఇంకా 30 శాతానికిపైగా సాగులో నాట్లు ఇంకా పూర్తి కాలేదు. వర్షాల కోసం రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తున్న పరిస్థితి ఉంది. ఎండల తీవ్రతకు నాటిన నాట్లు కూడా రేణింపు ఉండటం లేదు. దీంతో రైతులకు ఏం చేయాలో తెలియక తీవ్రంగా నలిగిపోతున్నారు. దెందులూరు నియోజకవర్గంలో సాగునీటి సమస్య తీవ్రతరం కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. గుండుగొలను వద్ద ఏలూరు కాలువపై బ్రిడ్జి నిర్మాణం కారణంగా కాలువకు అడ్డుకట్ట వేసినట్లు చెబుతున్నారు. అందువల్ల దెందులూరు నియోజకవర్గంలో సాగునీటి సమస్యతో రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. వెంటనే అధికారులు సమస్యను పరిష్కరించకపోతే వరిపొలాలు తీవ్రంగా దెబ్బతిననున్నాయి.

దెందులూరులో బీటలు వారిన వరిసాగు భూములు

బీటలు వారుతున్న కృష్ణా ఆయకట్టు

ఏలూరు జిల్లాలోని కృష్ణా ఆయకట్టు రైతులు సాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్‌లో కృష్ణా ఆయకట్టు పరిధిలో దాదాపు 50 వేల ఎకరాలకుపైగా వరిసాగు రైతులు చేస్తున్నారు. వీరికి నీటిఎద్దడి కారణంగా రబీలో వరిసాగు ఉండదు. ఖరీఫ్ సాగునే ప్రధాన ఆధారం. దాదాపు 80 శాతం వరకూ నాట్లు పూర్తయ్యాయి. నీటిఎద్దడి సమస్య వెంటాడుతుండటంతో పొలాలు బీటలు వారి దెబ్బతింటున్నాయి. దీంతో రైతులకు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. కృష్ణా నదిలో జలాలు అడుగంటడంతో పట్టిసీమ ద్వారా కృష్ణా ఆయకట్టుకు సాగునీరు పంపిస్తున్నారు. ఆ నీరు కృష్ణా కాలువ ద్వారా పెదపాడు, దెందులూరు నియోజకర్గంలోని కృష్ణా ఆయకట్టుకు చేరాల్సి ఉంది. కృష్ణా కాలువ ఆధునికీకరణ లేకపోవడంతో సాగునీటి సరఫరాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నట్లు చెబుతున్నారు. సాగునీరు అందక పొలాలు బీటలు తీయడంతో రైతులు లబోదిబోమంటున్నారు. దీనిపై జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకుని పంటలను కాపాడాలని రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. నాట్లను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.



మహిళలకు నమూనా చెక్కు అందిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

వైఎస్ఆర్ సున్నా వడ్డీ కింద రూ.61.39 కోట్లు జమ

మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలి - కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

పొదుపు సంఘాల ఆర్థిక పురోగతికి సున్నా వడ్డీ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. శుక్రవారం 2022-23 సంవత్సరానికి నాలుగో విడతగా వైఎస్ఆర్ సున్నా వడ్డీని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళా సంఘాల లబ్ధిదారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ 2022-23 నాలుగో విడత కింద జిల్లాలో 45,178 పొదుపు సంఘాలు 4,67,062 మంది సభ్యులకు రూ.61.39 కోట్లు నేరుగా బ్యాంకుల ద్వారా సంఘ అప్పు ఖాతాలకు చెల్లిస్తున్నట్లు తెలిపారు. చింతలపూడి నియోజకవర్గంలో 8930 సంఘాల్లోని 91,035 మంది సభ్యులకు రూ.1311.54 లక్షలు, దెందులూరు నియోజకవర్గంలో 6408 సంఘాల్లోని 66,219 మంది సభ్యులకు రూ.849.58 లక్షలు, ఏలూరు టౌన్‌లో 4530 సంఘాల్లోని 46,613 మంది సభ్యులకు రూ.702.17 లక్షలు, ద్వారకాతిరుమలలోని 1799 సంఘాల్లోని 18,544 మంది సభ్యులకు రూ.266.62 లక్షలు, కైకలూరు నియోజకవర్గంలోని 5680 సంఘాల్లోని 59,426 మంది సభ్యులకు రూ.722.31 లక్షలు, నూజివీడు నియోజకవర్గంలో 6400 సంఘాల్లోని 67845 మంది సభ్యులకు రూ.828.56 లక్షలు, పోలవరం నియోజకవర్గంలోని 5766 సంఘాల్లోని 58776 మంది సభ్యులకు 660.70 లక్షలు, ఉంగుటూరు నియోజకవర్గంలోని 5665 సంఘాల్లోని 58,604 మంది సభ్యులకు రూ.797.32 లక్షలు అప్పు ఖాతాలకు జమ చేస్తున్నట్లు వివరించారు. మహిళా సంఘ సభ్యులకు రూ.61.39 కోట్లు నమూనా చెక్కును కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అందజేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, మెప్మా పీడీ ఇమ్మానియేల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ నీలాద్రి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు పరిశీలన

1 నుంచి వైద్య కళాశాల తరగతులు ప్రారంభం - కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఏలూరు ప్రభుత్వాసుపత్రి ఆవరణలో నిర్మాణంలో ఉన్న నూతన వైద్య కళాశాల విద్యార్థుల హాస్టల్, డిఎంహెచ్ఒ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న వైద్య కళాశాల భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభిస్తున్న దృష్ట్యా యుద్ధప్రాతిపదికన మెడికల్ కళాశాల, హాస్టల్ భవనాల నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో తరగతి గదులు, ల్యాబ్, ఆధునిక వసతులతో నిర్మించిన ప్రొఫెసర్ల గదులను, కిచెన్, హాస్టళ్ల గదులు, టాయిలెట్స్, వాటర్ పైపింగ్ సిస్టమ్, విద్యుత్ తదితర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ భవనాల నిర్మాణం 90 శాతం పూర్తయ్యిందని, మైనర్ పనులు ఉన్నాయని, అవి త్వరలో పూర్తవుతాయని తెలిపారు. మెడికల్ కళాశాలలో 150 మంది విద్యార్థులు చదువుకునేలా భవనాల నిర్మాణం చేపట్టామని తెలిపారు. అనంతరం డిఎంహెచ్ఒ కార్యాలయ ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంఎస్ ఐసిడిసిఎస్ ఇడి బలరామ్‌రెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఆశ, సూపరింటెండెంట్ శశిధర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయకుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ, డిఐఒ డాక్టర్ నాగేశ్వరరావు, తహశీల్దారు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

ఆర్ఐఒ తీరును నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆందోళన

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

చైతన్య కాలేజీలో పుస్తకాల అమ్మకంపై ఆర్ఐఒకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడాన్ని ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. ఆర్ఐఒను తక్షణం సస్పెండ్ చేయాలని నినదించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థకు అనుకూలంగా పని చేస్తున్న ఆర్ఐఒను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేకసార్లు చైతన్య, నారాయణ, ఎన్ఆర్ఐ విద్యాసంస్థల్లో పుస్తకాలు అమ్ముతున్నారని, టైమింగ్ లేకుండా కళాశాలలు నడుపుతున్నారని ఫిర్యాదు చేస్తే ఇంతవరకు సమస్య పరిష్కరించలేదని తెలిపారు. రెండు రోజుల క్రితం శ్రీ చైతన్య సరస్వతి క్యాంపస్ వద్ద జెఇఇ మెయిన్స్ బుక్స్, స్టడీ మెటీరియల్ వాహనం నుంచి దింపుతూ ఉండగా తాము వెళ్లి అడ్డుకున్నామని తెలిపారు. దీనిపై వెంటనే ఆర్ఐఒకు సమాచారం ఇస్తే నా డ్యూటీ టైమ్ అయిపోయింది, రేపు వచ్చి మాట్లాడతానని బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని, అనంతరం పోలీసులు జోక్యం చేసుకుని ఆ వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారని తెలిపారు. ఒక రోజంతా వ్యాన్ స్టేషన్‌లో ఉంచుకొని గురువారం రాత్రి ఆ వాహనాన్ని పంపించేశారన్నారు. దీనిలో ఆర్ఐఒ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎల్.రాజేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ నేతల నిరసన

14న కొబ్బరి రైతుల చలో కలెక్టరేట్

విజయరాయిలో కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెదవేగి

కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14న కొబ్బరి రైతుల చలో కలెక్టరేట్, ధర్నా, జిల్లా కలెక్టర్‌కు రాయబారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ప్రాంతీయ కొబ్బరి రైతుల సంఘం కార్యదర్శి బొల్లి రామకృష్ణ, ఉపాధ్యక్షులు మున్నంగి సుబ్బారెడ్డి చెప్పారు. విజయరాయిలోని ప్రాంతీయ కొబ్బరి రైతుల సంఘం యార్డు వద్ద చలో కలెక్టరేట్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కొబ్బరికాయలకు కనీస ధర రాక రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో నాఫెడ్, ఆయిల్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి వెంటనే కొబ్బరికాయలు కొనుగోలు చేయాలని కోరారు. ఈ నెల 14న ఏలూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో కొబ్బరి రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముదినేపల్లిలో భారీ వర్షం

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండల కేంద్రమైన ముదినేపల్లిలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. బలమైన గాలులతో కురిసిన వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. సుమారు గంటకుపైగా కురిసిన వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లోని పల్లపు ప్రాంతాల్లో ఉన్న కాలనీల్లోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. గత రెండు వారాలుగా ఎండలతో మండిపోతున్న ప్రజానీకం ఈ వర్షంతో సేదతీరారు. మండలంలోని పలు గ్రామాల్లో వరి చేలు గత పది రోజులుగా కాస్తున్న ఎండలకు బీటలు వారాయి. పది రోజులుగా పంటకాల్వలకు సాగునీరు సరఫరా నిలిచిపోవడంతో వరి చేలల్లో నీరు లేక పైరు ఎండిపోయే దుస్థితి ఏర్పడింది. ఈ తరుణంలో కురిసిన వర్షం వరి చేలకు ఉపయోగకరమని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కూలీలు దుర్మరణం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

ఇద్దరు కూలీలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన మండలంలోని తాడువాయి గ్రామ శివార్లలో రాష్ట్రీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున టి.నర్సాపురం మండలం అప్పలరాజుగూడెం గ్రామానికి చెందిన తానింకి జాన్ (47), మధ్యాహ్నపువారిగూడేనికి చెందిన కోమవరపు నాగరాజు (38) ద్విచక్రవాహనంపై జంగారెడ్డిగూడెం బయల్దేరారు. వీరు తాడువాయి శివార్లలోకి వచ్చేసరికి వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరూ కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. కూలి పనులు చేసుకునే వీరిద్దరూ ఇటీవల చెట్లు నరికే పనులకు వెళ్తున్నట్లు బంధువులు చెబుతున్నారు. పని పురమాయించుకునే క్రమంలో జంగారెడ్డిగూడెం వైపు వస్తుండగా మోపెడ్ మరమ్మతుకు గురవ్వడంతో రోడ్డుపై నిల్చొని పరిశీలిస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయి ఉండొచ్చని పోలిసులు భావిస్తున్నారు. సంఘటన ప్రాంతాన్ని సిఐ రాజేష్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటనా స్థలంలో మృతదేహాలు

'కాఫీ విత్ క్లాప్ మిత్ర' రాష్ట్రవ్యాప్తంగా అమలుకు చర్యలు

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్

పరిశీలిస్తున్న రాష్ట్ర అధికారి రాజశేఖర్

ప్రజాశక్తి - భీమడోలు

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల వద్ద ప్రముఖుల భాగస్వామ్యంతో చేపడుతున్న కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ తెలిపారు. ఇటీవల పంచాయతీ సర్పంచి సునీత మాన్సింగ్, కార్యదర్శి ఎన్.ఠాగూర్ ఆధ్వర్యంలో భీమడోలులోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ఆదర్శంగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శుక్రవారం సాయంత్రం భీమడోలులోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. విభాగాల వారీ సాగుతున్న పనుల తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. వాటి వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామ సర్పంచి ఆయనకు వివరించారు. కేంద్రం వద్ద కొనసాగుతున్న కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. క్లాప్ మిత్రాలకు వారికి కేటాయించిన జీతభత్యాలు ఇబ్బందులు లేకుండా అందే విషయమై ఆరా తీశారు. వారికి మొదటి ప్రాధాన్యతా క్రమంలో జీతాలు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచి సునీత మాన్సింగ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజశేఖర్ మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాలు సాలిడ్ వెల్త్ మేనేజ్‌మెంట్ సెంటర్లుగా మారాలని కోరారు. దీనిలో భీమడోలు కేంద్రం రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం మరింత సమర్థవంతంగా పని చేసేందుకు మరికొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దీనికి ప్రజల నుంచి కూడా సహాయ సహకారాలు అందాలన్నారు. చత్తీష్‌గఢ్ రాష్ట్రంలో ప్రస్తుతం మున్సిపాల్టీగా రూపాంతరం చెందిన అంబికాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రం జాతీయస్థాయిలో ఆదర్శంగా నిలిచిందన్నారు. భీమడోలు సైతం ఆ తరహా గుర్తింపు పొందాలని కోరారు. త్వరలో ఎస్ఎల్ఆర్ఎం సంస్థకు చెందిన శ్రీనివాస్‌ను భీమడోలుకు ఆహ్వానించి స్థానికంగా మరింతగా సమర్థవంతంగా కార్యక్రమాలు చేపట్టేందుకు సలహాలు తీసుకుంటామన్నారు. జిల్లా పంచాయతీ అధికారి టిఎస్.విశ్వనాథ్ మాట్లాడుతూ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయటం వల్ల పంచాయతీలకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, పని పట్ల అంకితభావం పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ రవికుమార్, జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త శిరీష, భీమడోలు ఎంపిడిఒ పద్మావతిదేవి, స్వచ్ఛంద సంస్థ చైతన్య యువజన సంఘం అధ్యక్షులు డాక్టర్ పి.మాన్సింగ్, వైసిపి ప్రముఖులు ఆర్.సత్యశ్రీనివాస్, టి.రంగా పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్ల ఆందోళన

ఆటోల పార్కింగ్‌కు స్థలం కేటాయించాలి : సిఐటియు

ప్రజాశక్తి - కుక్కునూరు

మండలంలో దాదాపు 20 సంవత్సరాలుగా ఆటోలు నడుపుకుంటూ ప్రయాణికులకు సేవలందిస్తూ జీవనోపాధి పొందుతున్న ఆటో డ్రైవర్లకు పార్కింగ్ స్థలం కేటాయించాలని ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గోపి డిమాండ్ చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో గోపీతోపాటు సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ మాట్లాడారు. షరతుల్లేకుండా ఆటో డ్రైవర్లందరికీ వాహనమిత్ర వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రతియేటా అరకొర కేటాయింపులు చేయడం దారుణమన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా జిఒ నెం.21 మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, రవాణారంగ కార్మికులకు ఎటువంటి సహాయమూ అందించకపోగా జరిమానాల రూపంలో రూ.వేల కోట్లు వసూలు చేస్తున్నారని విమర్శించారు. సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకునే సిఎం జగన్ రవాణారంగ కార్మికులకు మొండిచెయ్యి చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో కూడా కేరళ తరహా వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో చలో రాజ్ భవన్ నిర్వహిస్తామని ప్రకటించారు. సమావేశం అనంతరం ఆటో డ్రైవర్లంతా ర్యాలీగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ర్యాలీకి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పోచారపు వెంకటేష్, ఘంటసాల రమేష్, నేతలు దాసరి కృష్ణ, నిమ్మల శివ నాయకత్వం వహించారు.

రెచ్చిపోతున్న మట్టి మాఫియా..!

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - మండవల్లి

మట్టి మాఫియా మరోసారి రెచ్చిపోయింది. మట్టి కోసం నిబంధనలకు విరుద్ధంగా పచ్చని పంట పొలాల్లో రొయ్యల చెరువు తవ్వేసి మట్టిని తరలించేస్తున్నారు. మైనింగ్ శాఖ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీస్థాయిలో గండి పడటంతోపాటు పర్యావరణం దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పంట భూములు దెబ్బతిని, రహదారులు ధ్వంసమవుతున్నా అక్రమార్కుల గురించి అధికారులు పట్టించుకోకపోవడం విస్మయం కల్గిస్తోంది. కొర్లపాడులో నెలకొన్న పరిస్థితులే దీనికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

ఆ గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి విస్తరణ పనులకు అవసరమైన మట్టిని తరలించేందుకు మట్టిమాఫియా ఆ కాంట్రాక్టర్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. దీంతో మాఫియా రాజకీయ నాయకుల అండదండలతో ఎటువంటి అనుమతులూ లేకుండా సుమారు మూడు ఎకరాల్లో పచ్చని పంట పొలంలో మట్టిని తరలించి రొయ్యల చెరువు తవ్వేలా ఆ భూమి యజమానికి ఒప్పించాడు. ప్రభుత్వం రొయ్యల చెరువుల తవ్వకాలకు అనుమతులు రద్దు చేసినప్పటికీ, మైనింగ్ శాఖ అనుమతులు ఇవ్వనప్పటికీ అడ్డూఅదుపు లేకుండా భారీస్థాయిలో టిప్పర్లు ఏర్పాటు చేసుకుని రాత్రీ పగలు తేడా లేకుండా మట్టిని తరలించేస్తుండటం గమనార్హం. దీనిపై రెవెన్యూ అధికారులు కనీసం పరిశీలనకు సైతం ముందుకు రాకపోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. గతంలో ఇదే మట్టి మాఫియా ఇదే ప్రాంతంలో ఎటువంటి అనుమతులూ లేకుండా సుమారు 25 ఎకరాల పంట పొలాల్లో రొయ్యల చెరువు తవ్వి మట్టిని తరలించేసి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుందనే ఆరోపణలు ఉన్నాయి. మట్టి మాఫియాను ఎదిరించి మట్టి అక్రమ తరలింపును అడ్డుకోలేక ఒక అధికారి బదిలీపై వెళ్లిపోయారనే ప్రచారమూ ఉంది. మట్టిని తరలిస్తున్న టిప్పర్ల వల్ల గ్రామానికి వెళ్లే వంతెన బీటలు వారిందని, రహదారి దెబ్బతింటుందని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై తహశీల్దార్ రాజ్‌కుమార్ వివరణ కోరగా చెరువు తవ్వకాలకు అనుమతులు లేవని, అయితే కొర్లపాడులో పంట పొలాల మధ్యలో రొయ్యల చెరువు తవ్వి మట్టిని తరలిస్తున్నారనే సమాచారం అందిందని తెలిపారు. దీనిపై పరిశీలనకు ఆర్ఐ, విఆర్ఒలను పంపించానని, వారిచ్చే నివేదిక మేరకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

యథేచ్ఛగా సాగుతున్న తవ్వకాలు

రూ.3.25 కోట్లతో అభివృద్ధి పనులు : ఎంఎల్ఎ ఎలిజా

జంగారెడ్డిగూడెం: మున్సిపాలిటీలో రూ.3.25తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం శుభపరిణామమని ఎంఎల్ఎ ఎలిజా అన్నారు. శుక్రవారం పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ క్రమంలో స్థానిక పేరంపేట రోడ్డులో రూ.95 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఎంఎల్ఎ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం బస్టాండ్ వద్ద సూర్య కళాశాల రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ పి.భవాని ప్రసాద్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా డ్రెయినేజీ నిర్మాణం

ప్రమాదాల బారిన గ్రామస్తులు

మండవల్లి: డ్రయినేజీ నిర్మాణ పనులు గ్రామస్తుల పాలిట శాపంగా మారుతున్నాయి. డ్రయినేజీ నిర్మాణ పనులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదారుడు డ్రయినేజీ నిర్మాణ పనులను నిర్లక్ష్యంగా నిర్మిస్తున్నాడు. దీంతో గ్రామస్తులు నిత్యం ప్రమాదాల బారినపడి గాయాల పాలవుతున్నారు. గురువారం రాత్రి సరుకుల కోసం వడ్డీ కొట్టుకు వెళుతూ ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి డ్రయినేజీలో పడిన సంఘటనలో త్రుటిలో ప్రాణాపాయం తప్పి, గాయాల పాలైన సంఘటనే దీనికి నిదర్శనం. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి అభివృద్ధిలో భాగంగా మండవల్లిలో కాంట్రాక్టర్ డ్రయినేజీ నిర్మాణ పనులను చేపట్టాడు. అయితే నిర్మాణం పనులను ఇస్తానుసారంగా నిర్వహిస్తున్నాడు. డ్రయినేజీపై కొన్ని చోట్ల నిర్లక్ష్యంగా కంతలను ఏర్పాటు చేసి వదిలేశారు. దీంతో రాత్రి వేళలో ఆ కంతలు కనపడక ప్రజలు ఆ కంతలలో పడి గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కైకలూరు: మత్తుపదార్థాలకు దూరంగా ఉండి, పిల్లలను చదివించి, గొప్పవారిగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని డాన్ బోస్కో నవజీవన్ బాలభవన్ నేతలు తెలిపారు. కోఆర్డినేటర్ టి.లీలావతి, సామాజికవేత్త ఎల్ఎస్.భాస్కరరావు, టి.అప్పారావులు శుక్రవారం కాలనీ వాసులతో మాట్లాడారు. డాన్ బోస్కో నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో కైకలూరు ఎస్‌టి (యానాదుల) కాలనీలో పిల్లలను చదివించటం, పిల్లల దుర్వినియోగం, గృహ హింస, మత్తు పదార్థాల దుర్వినియోగం, ప్రభుత్వ పథకాలు కలిగి ఉండటం వంటి విషయాలపై సమాచారం అందించి, నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టి కాలనీ వాసులు అమ్మాజీ, పోలమ్మ, నాగమణి పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి : హెచ్ఎం

చింతలపూడి: విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించి, భావి భారత న్యాయ నిర్ణేతలుగా, నిజాయితీ పరులుగా తీర్చిదిద్దడానికి ఈ ఎన్నికలు ఎంతగానో ఉపయోగపడతాయని శ్రీచైతన్య స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి.సురేష్ తెలిపారు. స్థానిక చింతలపూడి శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు సాధారణ ఎన్నికలు రాజ్యాంగాలు, ప్రజాస్వామ్యాన్ని గౌరవప్రదంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో హెడ్ బాయ్, హెడ్‌గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, సిసిఎ కెప్టెన్, మొదలైన విభాగాల్లో ఎన్నికలు నిర్వహించడమైనది. విద్యార్థులు ఎన్నికల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రీజనల్ ఇంఛార్జి పార్థసారథి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయి గ్రామంగా సరిపల్లికుంట

పోలవరం: మండలంలోని సరిపల్లికుంట గ్రామాన్ని ఇంటింటికీ కుళాయి గ్రామంగా శుక్రవారం స్థానిక సచివాలయంలో జరిగిన గ్రామసభలో సర్పంచి కోటం గంగాదేవి ప్రకటించారు. ఈ గ్రామసభకు సర్పంచి కోటం గంగాదేవి అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జల్ జీవన్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్లు సిరిగిరి శ్రీనివాసరావు, అంగారపు శ్రీనివాసరావు పాల్గొనగా పంచాయతీ సెక్రటరీ పోల్నాటి అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అడ్మినిస్ట్రేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతీ వ్యక్తికి రోజుకు 55 లీటర్లు శుద్ధి చేయబడ్డ సురక్షితమైన నీరును అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మిడియం సింగరాజు, పారిశుధ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలకు విద్యార్థి వాటర్ ప్యూరిఫయర్ వితరణ

బుట్టాయగూడెం: తాను చదువుకుంటున్న పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేసి తన సేవాతత్పరతను సూర్యవివేక్ చాటుకున్నాడు. కంగాల వారిగూడెం గ్రామానికి చెందిన కె.చినరాజు, విజయలక్ష్మి దంపతుల కుమారుడు సూర్యవివేక్ మండలంలో విప్పలపాడు సమీపంలో ఆదర్శ ఏకలవ్య పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. తన తోటి విద్యార్థులందరికీ మంచినీటిని అందించడం ద్వారా అనారోగ్యం బారిన పడకుండా నివారించేందుకు మంచి నీటిశుద్ధి చేసే పరికరాన్ని అందజేసినట్లు విద్యార్థి సూర్య వివేక్ తెలిపారు. ప్రిన్సిపల్ అమృత్ కుమార్ బాలుడ్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి కొరస చినరాజు, మడకం జంపాలరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి పాలనలో బిసిలకు మొండిచేయి

కలిదిండి : టిటిడి ఛైర్మన్ పదవి బిసిలకు కేటాయించకపోవడం దారుణమని రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో బిసిలకు ప్రాధాన్యతనిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన సిఎం జగన్ బిసిలకు మొండిచేయి చూపారన్నారు.

గ్రామాభివృద్ధికి పాటుపడదాం : ఎంపిపి

ముదినేపల్లి : పార్టీలకు అతీతంగా, సర్పంచిలు, ఎంపిటిసిలు కుటుంబసభ్యుల్లా ఉంటూ గ్రామాలభివృద్ధికి పాటుపడదామని ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం సాయంత్రం ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లల్లో మండలాభివృద్ధి బాగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి.మల్లీశ్వరి, తహాశీల్దార్ కె.శ్రీనివాస్, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు: నార్త్ ఏలూరు సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 కెవి, అశోక్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11కెవి కొత్తపేట ఫీడర్‌కు ట్రీ కటింగ్, లైన్లకు మరమ్మతు చేయుటకు 12వ తేదీన శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున అశోక్ నగర్ స్టేషన్ పరిధిలో గల గుబ్బలవారి వీధి, రాఘవాచారి వీధి, మాగంటి వారి వీధి, బెండు వారి వీధి, శంకరమఠం ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆపరేషన్ టి.శశిధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేరాలు - ఘోరాలు

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

చింతలపూడి: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు చింతలపూడి సివిల్ సప్లై డిటి జరినా తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం చింతలపూడి మండలం పోతునూరు గ్రామంలో ఉన్న మిల్లు వద్ద శుక్రవారం వ్యాన్‌లో తరలిస్తున్న 6,400 కేజీల రేషన్ బియ్యాని పట్టుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విఆర్ఒ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఒకరి పరిస్థితి విషమం

భీమడోలు: జాతీయ రహదారిపై, పూళ్ళ బస్టాండ్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఒక విద్యార్థికి నూజివీడు ఐఐటిలో సీటు వచ్చింది. విద్యార్థిని నూజివీడు కాలేజీలో చేర్చేందుకు కుటుంబ సభ్యులు ఇద్దరు విద్యార్థితో పాటు కారులో శ్రీకాకుళం నుంచి నూజివీడుకు గురువారం రాత్రి బయలుదేరారు. శుక్రవారం ఉదయం పూళ్ళ బస్టాండ్ సమీపంలో ఎదురుగా ఆగి ఉన్న లారీని గమనించక వారు ప్రయాణం చేస్తున్న కారు వెనకనుంచి ఢీకొంది. కారు ఎదురు సీట్లో ఉన్న డ్రయివర్ సంతోష్‌తో పాటూ రమణ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. భీమడోలు 108 వాహనానికి సహకారిగా వచ్చిన ఉంగుటూరు 108 వాహనాలలో గాయపడిన ఇద్దరినీ వేరువేరుగా తీసుకువెళ్లి ఏలూరు ఆశ్రం వైద్యశాలలో చికిత్స కోసం చేర్చారు. వీరిలో తలకు తీవ్రగాయమైన సంతోష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలియజేశారు.

15 సిలెండర్లు స్వాధీనం

నూజివీడు రూరల్: పలు హోటల్స్, దుకాణాలపై శుక్రవారం దాడులు చేసి 15 డొమెస్టిక్ సిలీండర్లను స్వాధీనం చేసుకొని, ఏడు కేసులు నమోదు చేసినట్లు సివిల్ సప్లయి డిప్యూటీ తహాశీల్దార్ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ వినియోగంలోని వంట గ్యాస్ సిలీండర్‌లను వ్యాపారాలకు వినియోగిస్తే సహించేదిలేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

నేడు నారాయణపురం కళాశాల 'గోల్డెన్ జూబ్లీ' ఉత్సవాలు

- నేడు, రేపు గోల్డెన్ సిల్వర్ జూబ్లీ, పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- ముస్తాబైన నారాయణపురం శ్రీఅరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ

క్రీడా మైదానం..

కాలేజీ ప్రవేశ ద్వారం

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఎంతో మందిని ఉన్నతంగా తీర్చిదిద్దిన నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ 51 వసంతాల పండుగకు ముస్తాబైంది.

నారాయణపురంలో ఎస్ఎఎస్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కర్లేని విద్యాలయం. సువిశాలమైన క్రీడామైదానంతో పాటు విశాలమైన తరగతి గదులు, మౌలిక సదుపాయాలతో కూడిన కళాశాల ఇది. కీర్తిశేషులు, సర్వోదయ నాయకుడు, మాజీ మంత్రి, విద్యాదాత చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు 1969లో 5.77 ఎకరాల్లో తొలుత మహాత్మాగాంధీ జూనియర్ కాలేజీ స్థాపించారు. అనంతరం అదే కళాశాల ప్రాంగణంలో 1972 అక్టోబరు 1న శ్రీఅరవింద శత జయంతి డిగ్రీ కాలేజీని మూర్తిరాజు ఏర్పాటు చేశారు. సువిశాల స్థలంలో సకల సౌకర్యాలతో కూడిన ప్రాంగణంలో ఈ కాలేజీ అలరారుతోంది. విద్యా సౌగంధికంగా విరాజిల్లుతోంది. 51 వసంతాలు పూర్తి చేసుకుని గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఈనెల 12న జరుపుకోనుంది.

స్త్రీవిద్యకు అధిక ప్రాధాన్యతనివ్వాలనే ఆలోచనతో స్థాపించబడిన కాలేజీ..

జాతీయ రహదారి వెంబడి అటు ఏలూరు, ఇటు తాడేపల్లిగూడెం, గణపవరం మధ్యలో ఎటువంటి ప్రభుత్వ విద్యాలయాలు లేవు. వెనుకబడిన గ్రామాలకు స్త్రీవిద్యను ప్రోత్సహించాలనే సదుద్దేశ్యంతో మూర్తిరాజు ఆయకట్టును ఆర్థిక, రాజకీయ, సేవా పరపతితో నారాయణపురంలో 1969లో జూనియర్ కళాశాలను స్థాపించి, అధ్యాపకులకు దాతల సహకారంతో జీతాలు ఇచ్చి విద్యాబోధన సాగించేవారు. అలా అందరి ఆదరాభిమానాలతో 1972లో అదే ప్రాంగణంలో శ్రీఅరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పేరుతో డిగ్రీ కోర్సులను సైతం అందుబాటులోకి తీసుకొచ్చారు. బిఎ, బికాం, బిఎస్సి కోర్సులు మొదట్లో ప్రారంభించారు. నాక్ బి గుర్తింపు పొందింది.

కోర్సులు ఇవీ..

సాంప్రదాయ కోర్సులైన బిఎ, బికాం, బిఎస్సిలతో పాటు సర్టిఫికెట్ కోర్సులను సైతం అందిస్తున్నారు. అన్ని సబ్జెక్టులకు సరిపడా అధ్యాపకులు, నాన్‌టీచింగ్ స్టాఫ్ ఉన్నారు.

ఉన్నత స్థాయిలో పూర్వ విద్యార్థులు..

వివిధ రంగాల్లో ఉన్నత స్థితికి ఎదిగిన ఎంతో మంది విద్యార్థులను ఈ కళాశాల సమాజానికి అందించింది. ఐపిఎస్ అధికారి సిహెచ్ విజయరావు ఈ కళాశాలలో చదివారు. విద్యాసంస్థల నిర్వాహకులు, వ్యాపారస్తులు, పలు శాఖల్లో ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా ఎదిగిన వారు సైతం ఎందరో మంది ఈ కాలేజీ పూర్వవిద్యార్థులే కావడం గమనార్హం.

జాతీయ స్థాయిలో క్రీడలకు నెలవు..

జాతీయ స్థాయితో పాటు, రాష్ట్ర స్థాయిలో అనేక క్రీడా పోటీలకు నారాయణపురం చింతలపాటి బాపిరాజు క్రీడా మైదానం దిక్సూచిగా వెలుగొందుతోంది. ఎంతో మంది క్రీడాకారులు క్రీడా కోటాలో అనేక ఉద్యోగాలు సైతం పొందారు.

పూర్వ విద్యార్థుల వితరణలు..

గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా జాతీయ, ప్రముఖుల విగ్రహాలు నెలకొల్పేందుకు పూర్వవిద్యార్థులు ఆర్థికసాయం అందించారు. విద్యార్థులకు శుద్ధమైన మంచినీటి కోసం ఆర్ఓ తాగునీటి పథకానికి పూర్వ విద్యార్థి డొనేషన్ ఇచ్చారు. 51వ వసంతోత్సవాల సందర్భంగా ఫైలాన్, అరవింద, మహాత్మాగాంధీ విగ్రహాలను ఈనెల 12న ఆవిష్కరించనున్నారు. విశ్వవిద్యాలయం, కాలేజీ ఎడ్యుకేషన్ విభాగం ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి రానున్నారు.

చదువుకున్న కళాశాల రుణం తీర్చుకోవాలి

ఈపూరి సత్యనారాయణ, పూర్వవిద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షులు

ఈ కాలేజీలో గడచిన 51 ఏళ్లుగా ఎంతోమంది చదివి వివిధ స్థాయిల్లో స్థిరపడివున్నారు. ఆనాడు మూర్తిరాజు గారు 58 ఉన్నత పాఠశాలలు, 14 కాలేజీలను స్థాపించి ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు విద్యావకాశాలు కల్పించడంలో ఆయన కృషి వల్లే నేడు ఈ ప్రాంతంవారు ఉన్నతావకాశాలను అందిపుచ్చుకుంటూ తయారయ్యారు. స్త్రీ విద్య సాకారమైంది. దాతలు, ప్రముఖులను ప్రేరేపించి, ఆనాడు అధ్యాపకులకు జీతాలు ఇచ్చి పాఠాలు చెప్పించిన ఘనత ఈ కాలేజీది. ప్రభుత్వ కాలేజీకి ఫండింగ్ సమస్య ఉంటుంది. అందుకే పూర్వ విద్యార్థులు సహకారంతో కళాశాల నాక్ గుర్తింపు కోసం కృషిలో భాగంగా గోల్డెన్ జూబ్లీ పండుగ చేస్తున్నాం.. ఇక్కడ చదువుకున్న విద్యార్థులంతా హాజరుకావాలని మనవి చేస్తున్నాం.

పూర్వవిద్యార్థుల సహకారం మరువలేనిది

విశ్వేశ్వరరావు, ప్రిన్సిపల్, నారాయణపురం డిగ్రీ కాలేజీ

నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో గోల్డెన్ జూబ్లీ, ఆజాదీకా అమృత్ ఉత్సవాలు భాగంగా, దేశవ్యాప్తంగా అరవిందుల 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా, మా కాలేజీలోనూ నిర్వహించనున్నాము. కళాశాల అభివృద్ధి ప్రణాళిక సంఘం (సిపిడిసి), పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు పలు కమిటీలను వేసి బాధ్యతలు అప్పగించాము.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి - ఏలూరు

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, పౌష్టికాహారం అందిస్తున్న ప్రముఖులు

సీతారాజ్యలక్ష్మి ట్రస్టు సహకారంతో అల్లూరి సీతారామరాజు స్టేడియంలో వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామ శిక్షణ పొందుతున్న 20 మంది బాలబాలికలకు షార్ట్-షర్ట్ స్పోర్ట్స్ డ్రెస్, 20 రోజులకు సరిపడా పౌష్టికాహారం ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్ సుబ్బారావు జన్మదినం సందర్భంగా అందజేశారు. ఏలూరులో స్థానిక సుబ్బమ్మ దేవి హైస్కూల్ నందు బాల వికాస్ భారతి ఫౌండర్ ప్రెసిడెంట్, న్యాయవాది కట్టా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ ఆఫ్ ఏలూరు, బాల వికాస్ భారతి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మట్లాడుతూ పిల్లలు జాతికి తరగని సంపద అంటూ, మంచి పౌరులుగా ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని పిల్లలకు తెలియజేశారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఎండిహెచ్ మెహరాజ్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి వారి చేతుల మీదగా స్పోర్ట్స్ డ్రెస్ అందజేశారు. పిల్లలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మానసికంగా, శారీరకంగా దృఢత్వంతో ఉండాలని, ప్రతిరోజూ ఉదయం గ్రౌండ్‌లో వ్యాయామం చేయాలని సూచించారు. ముఖ్యఅతిథిగా ఎల్ఎన్ కడియం ప్రసాద్, ముఖ్య వక్తగా ఎల్ఎన్ వి.రత్న కుమార్ మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటి నుంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని, క్రమశిక్షణ ద్వారానే విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు పొందడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.కుటుంబరావు, హెడ్‌మాస్టర్, బాలోత్సవ కమిటీ తుంపాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళా సాధికారత జగన్‌తోనే సాధ్యం : డిఎన్ఆర్

పొదుపు సంఘాల మహిళలకు వైఎస్ఆర్ సున్నా వడ్డీ రాయితీ అందజేత

కైకలూరు : అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకున్న సిఎం జగన్ మహిళలు అభివృద్ధి చెందితేనే, సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళా సాధికారత పెంపొందించే దిశగా పొదుపు సంఘ మహిళలకు వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం అందిస్తున్నారని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కైకలూరులోని వెలుగు కార్యాలయంలో నియోజకవర్గంలోని పొదుపు సంఘాల మహిళలకు నాల్గవ విడతగా వైఎస్ఆర్ సున్నా వడ్డీ రాయితీ అందించు కార్యక్రమంలో ఎంఎల్‌సి వెంకటరమణతో కలసి పాల్గొన్నారు. అనంతరం రూ.7.22 లక్షల చెక్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు అడవి వెంకట కృష్ణమోహన్, ఉమామహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, మండల వ్యవసాయ మార్కెట్ అధ్యక్షురాలు దండే పుష్పలత, శివాజీ, ఎపిఎంలు, సిసిలు, వెలుగు కార్యాలయ సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

'నా భూమి - నాదేశం'తో ప్రజల్లో దేశ భక్తి

ప్రజాశక్తి - టి.నరసాపురం

'నా భూమి - నా దేశం' కార్యక్రమం ద్వారా ప్రజల్లో దేశభక్తిని పెంపొందించవచ్చని కేతవరం గ్రామపంచాయతీ సర్పంచి తడికలపూడి శివ మాధవి కిషోర్ తెలిపారు. 'నా భూమి - నా దేశం', నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక మావుళ్ళ చెరువు వద్ద స్వాతంత్ర్య సమర యోధుల పేర్లతో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర వీరులు, స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకొని, దేశం కోసం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బొడ్డపాటి రాంబాబు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: కార్గిల్ యుద్ధం, భారత పార్లమెంట్‌పై దాడి సంఘటనలో పాల్గొని వీరోచితంగా పోరాడిన భారత వీర జవాన్ తగరం సత్యంను సత్కరించడం అదృష్టమని ఎంఎల్ఎ ఉన్నమట్ల ఎలిజా అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో 'నా భూమి నా దేశం' శిలాఫలకం ఏర్పాటు కార్యక్రమం నేపథ్యంలో స్థానికంగా నివాసం ఉంటున్న విశ్రాంత జవాన్ తగరం సత్యంను ఎంఎల్ఎ ఎలిజా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మిలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్, వైస్ ఛైర్మన్ కంచర్ల వాసవి రత్నం పాల్గొన్నారు.

ముసునూరు: ప్రతిఒక్కరూ సంవత్సరానికి ఒక మొక్క నాటాలని ఎంపిడిఒ జి.రాణి తెలిపారు. శుక్రవారం మండలంలోని 16 గ్రామాల్లో 'నా దేశం - నా భూమి' కార్యక్రమంలో భాగంగా ఎంపిటిసి బిటు పాముల గంగాధరరావు, సర్పంచి కంచర్ల వాణి, సొసైటీ అధ్యక్షులు కోటగిరి గోపాలకృష్ణల ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం నందు మొక్కలు నాటారు.

నూజివీడు రూరల్: మర్రిపూడి గ్రామంలో శుక్రవారం 'నా దేశం - నా భూమి' కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను, యుద్ధ వీరులను స్మరించుకున్నారు. ప్రతిఒక్కరిలో దేశభక్తి ఇమిడి ఉండాలన్నారు. యుద్ధ వీరులను, స్వాతంత్ర సమరయోధులను ఎప్పటికీ మర్చిపోరాదని, దేశభక్తిని ప్రతిఒక్కరూ చాటుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శెట్టిపల్లి హరి రామకృష్ణ ప్రసాద్, ప్రభుత్వ అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా మండలంలోని యనమదల, తుక్కులూరు గ్రామాల్లో శుక్రవారం నా భూమి, నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడిఒ విజయ్ కుమార్ తెలిపారు. ఆయా గ్రామాల్లో శిలాఫలకాల ఆవిష్కరణ, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారు. జడ్‌పి వైస్ ఛైర్మన్ కృష్ణంరాజు, ఎంపిపి శిరీష రాంబాబు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం : ఎంఎల్ఎ ఆళ్ల నాని

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

మహిళా సాధికారతతోనే సుస్థిర ప్రగతి సాధ్యమని, అందుకు అనుగుణంగా మహిళల స్వయం సమృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మాజీ ఎంఎల్ఎ ఆళ్ల నాని తెలిపారు. 108వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక 28వ డివిజన్ బీడీ కాలనీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సుస్థిర ఆర్థిక ప్రగతి కోసం వైఎస్ఆర్ చేయూత, ఆసరా, కాపు నేస్తం, సున్నా వడ్డీ వంటి పథకాల ద్వారా ఆర్థిక సాయం అందించడంతో పాటు, బ్యాంకు రుణాలు మంజూరు చేయించి జీవనోపాధిని కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్ పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

చెల్లి బోయిన త్రిమూర్తులు, తండ్రి: కృష్ణారావు అను నేను నా యొక్క పాస్‌పోర్టు పెనుగొండ ఇంద్రసేంతి నగర్ ఇంటి నుండి బయలుదేరి పెనుగొండ జిరాక్స్ సెంటర్‌కు వెళ్తుండగా నాయొక్క పాస్‌పోర్టు పడిపోయినది. **పాస్‌పోర్టు నంబర్: H8379430** గల పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

చెల్లి బోయిన త్రిమూర్తులు
తండ్రి: కృష్ణారావు, శాంతి నగర్, పెనుగొండ
పెనుగొండ మండలం, ప॥గో॥జిల్లా.
సెల్: 94946 18677

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, కేపీ పాలెం సౌత్‌లోని అల్లం వారి మేరకు చెందిన తానేటి రవి చందు, తండ్రి: ఎలీషా అను నేను గ్రామం నుండి నరసాపురం వ్యక్తిగత పనుల నిమిత్తం పాస్‌పోర్టు తీసుకుని వెళ్ళినాను. ఈ క్రమంలో **P5696394 నెంబరు** గల నా పాస్‌పోర్ట్ **పడిపోయినది.** ఎవరికైనా దొరికిన యెడల ఈ కింది చిరునామాకు తెలియజేయగలరు.

తానేటి రవి చందు
తండ్రి: ఎలీషా, కేపీ పాలెం సౌత్,
అల్లం వారి మెరక, మొగల్తూరు మండలం,
ప॥గో॥జిల్లా, పిన్: 534281.
సెల్ నెంబర్: 97058 52528

CHANGE OF NAME

I, PILLI DIVYA, W/O. PILLI CHANDRA RAO, D.NO. 5-124, PILLIVARI HARIJANAPETA, SEETHARAMAPURAM (V), NARASAPURAM- (M), W.G.DT. A.P. I HAVE CHANGED MY NAME FROM DAYAM DIVYA (OLD NAME) TO PILLI DIVYA (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE COUNTINUE WITH MY NEW NAME PILLI DIVYA

CHANGE OF NAME

I Lakshmi Prasanna W/o Garapati Siva Rama Krishna, and residing at H.No.1-35, M.Nagulapalli, Eluru Dt. A.P, Changing my name from Garapati Lakshmi Prasanna (old name) to Tumpati Lakshmi Prasanna(New name) W/O Garapati SivaRama Krishna.Garapati Lakshmi Prasanna and Tumpati Lakshmi Prasanna are one and same person. Henceforth iam being called as Tumpati Lakshmi Prasanna (New name) for all purposes.

PASSPORT CHANGE IN NAME

THOTA MOHAN MURALI VENKATA BRAHMAJI, S/o. Thota Bhaskara Rao, H.No.5-3-68, Mekala Kabela Street, Mente Vari Thota, Bhimavaram, W.G.Dt., Andhra Pradesh, Pin: 534 201. Sir By This Deed Undersigned **THOTA MOHAN MURALI VENKATA BRAHMAJI (New Name)** Previously called **TOTA MOHAN MURALI VENKATA BRAHMAJI (Old Name)** Sir Father and Wife and Childern Rimitter Issued. Renounce /Retinquish and Abandon the Use of Foremer Name /Sruname of **TOTA MOHAN MURALI VENKATA BRAHMAJI.** Sri Please Change My New Name. **THOTA MOHAN MURALI VENKATA BRAHMAJI.**

THOTA MOHAN MURALI VENKATA BRAHMAJI
S/o. Thota Bhaskara Rao, H.No.5-3-68,
Mentevari Thota, Bhimavaram,
W.G.Dist, 534 201, A.P.
Cell: 90106 34555

మహారాజశ్రీ 1వ అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు :: ఏలూరు
E.P.No. 392/2020
A.C.No. 40/2019

Between:
M/s. Shriram Transport Finance Company Limited, Rep. its GPA DVBTS Narayana, Tadepalligudem Branch. ***...D.H.R***
AND
Ruttala Devi Vijaya Lakshmi and Others ***...J.D.R***
J.D.R-3: Ruttula Narasimha Rao, S/o. Nageswara Rao, D.No. 3-7-8/3, Nandi Bomma Centre, Galla Peta, Tadepalligudem, W.G.Dt., 534101.

పై నెంబరు గ్రంధములో 3వ జె.డి.ఆర్. అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.21-08-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై గ్రంధములో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు గ్రంధము మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.ఎన్.ఆర్.గోపాల్
అడ్వకేట్, ఏలూరు.

IN THE COURT OF THE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 2209 of 2022

Between:
Union Bank of India [A Govt. of India undertaking][Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, **...Plaintiff**
And
Smt.G.Sandhya Kumari, **...Defendant**
To
Smt.G.Sandhya Kumari, Wo.G.Suryanarayana,Aged about 35 Years, Occ: Employee,R/o.H.No.6-3-904/9, V.Ramakrishna Nilayam, Somajiguda, Jaffar Ali Bhagh Street, Near HP Gas Agency, Hyderabad 500082.&Clo.J.Venugopal Rao, D.No.24B-6/8A, Vedaraj.Dheator back said, Pathebad, Eluru, A.P-534001.
Take Notice that the above mentioned Suit is filed against you for recovery of asum of Rs.2,26,279-56ps towards utilization of Credit card. The above mentioned Suitis posted for your appearance on 18-08-2023.
In case of your failure to attend before the Court on 18-08-2023 at 10-30 A.M.either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.
(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff, Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

ఈ-క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఎఒ చెన్నారావు

ఇ-క్రాప్ తప్పనిసరి

ఆగిరిపల్లి: పంట వేసిన ప్రతి రైతు ఈ-క్రాప్ నందు తమ పంటలను నమోదు చేయించుకొని, తద్వారా ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా అందించే పలు సదుపాయాలను సద్వినియోగపర్చుకోవాలని ఆగిరిపల్లి మండల వ్యవసాయశాఖాధికారి పి.చెన్నారావు కోరారు. వడ్లమాను గ్రామంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ-క్రాప్ విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జాయింట్ అజమాయిషీ ద్వారా క్షేత్రస్థాయిలో జియో ఫెన్సింగ్/జియో కోఆర్డినేట్స్ ఆధారిత విధానంలో ఈ-క్రాప్ చేయటం జరుగుతుందన్నారు. అనంతరం ఆర్‌బికె సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ కె.ధనబాబు, విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్, వెంకటలక్ష్మీ, హార్టికల్చరల్ అసిస్టెంట్ అపర్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలి

నూజివీడు రూరల్: విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందేలా ఆవిష్కరణలు ఉండాలని నూజివీడు ఎం.సేవియా నాయక్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయ సమావేశ మందిరంలో ఇన్‌స్పైర్ అవార్డు గైడ్ టీచర్లకు నూతన ఆవిష్కరణల రూపకల్పన విషయమై సమావేశం నిర్వహించారు. ఈనెల 20వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో చేయాలని సూచించారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

నూజివీడు రూరల్: గొల్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు నులుపురుగుల నివారణ మాత్రలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పి.రాధికారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు 1వ అదనపు జుడిషియల్ మేజిస్ట్రేట్ వారి కోర్టులో
S.T.C.No. 80/2022

బిట్వీన్:
నిమ్మల సురేష్ ...ఫిర్యాది
మరియు
కోటి రమా అనసూయ ...ముద్దాయిలు
ముద్దాయి: కోటి రమా అనసూయ, భర్త: కృష్ణ, వయస్సు 38 సం॥లు, డో.నెం. 5-11, సుబ్బారావుపేట, తాడేపల్లిగూడెం.

పై నెంబరుగల కేసులో పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు సమనులు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సమనులు తీసుకోనందున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు కేసు **ది.30-08-2023వ** తేదీ వాయిదా అయి ఉన్నది. కావున మీరు కానీ, మీయొక్క న్యాయవాది గారి ద్వారా గాని సదరు వాయిదా రోజు **ఉదయం గం॥10:30 ని॥ల** లగాయితూ హాజరు కావలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును అని మీకు ఈ పత్రికా ముఖంగా తెలియజేయడమైనది.

వి.ఎస్.రాధాకృష్ణ
అడ్వకేట్, తాడేపల్లిగూడెం
సెల్: 93469 10904

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏలూరు వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 163/2021

బిట్వీన్:
ఆదారి శ్రీనివాసరావు ...వాది
మరియు
1) పడాల రమేష్ (డైడ్)
2) పడాల సత్యవతి (భార్య)
3) పడాల చందు (కొడుకు)
4) పడాల జాహ్నవి (కుమార్తె) ...ప్రతివాదులు

కోర్టు వారి ఆర్డరు ప్రకారం వాది తరపు దాఖలు చేసిన ప్రకటన

పై నెంబరుగల దావాలో ఇందలి మొదటి ప్రతివాది నుండి ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం దావా వేసిన దర్మిలా ఇందలి మొదటి ప్రతివాది ది.28-09-2021న కాలం చేసినందున అతని వారసులైన ఇందలి 2 టు 4 వారలైన మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్లు పంపినా తీసుకొనక కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డరు వేసినందున ఇందలి 2 టు 4 ప్రతివాదులు అయిన మీరు **ది. 06-09-2023న ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకోవలయునని లేనిచో మీ పరోక్షమున సదరు దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.**

ఎస్.బ్రహ్మం
అడ్వకేట్, పవర్‌పేట
ఏలూరు, ఏలూరు.
11-8-23. సెల్: 94929 32214

In the Hon'ble Court of the 1st Addl. Junior Civil Judge, Tanuku
I.A. No. 648/2022 in
O.S. No. 770/2022 &
O.S. No. 770/2022

Between:
Petitioner/ Plaintiff:
Arumilli Atchyuta Ramaiah, S/o. Veera Kotaiah, Iragavaram, W.G.Dist., Tanuku JCJC.
మరియు
Respondent/ Defendant:
Banda Nagamani, W/o. Srinivasu, Door No. 5-37, Vinayaka Temple Street, Velpur, Tanuku Mandal, W.G.Dist., Tanuku JCJC.

పిటీషనర్/వాది తరపున వేయించిన ప్రకటన

ఇందుమూలముగా ప్రతివాది/ రెస్పాండెంట్‌కు తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావాలోను మరియు పిటీషనులోను కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు నోటీసు పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసినారు. కావున మీరు **ది. 22-08-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, లాయరు ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షములో పిటీషను విచారణ చేసి తీర్మానించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

G.VEERREDDY
Tanuku Advocate for Petitioner
Date:10-8-2023 Cell: 9440607793